ఘట్‌కేసర్‌లో 100 పడకల దవాఖాన ఏర్పాటు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్‌పావని జంగయ్య యాదవ్

ఘట్‌కేసర్, జనవరి 8: ఘట్‌కేసర్ పట్టణంలో ప్రభుత్వ దవాఖానను 100 పడకల దవాఖానగా మార్చాలని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ కోరారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో చైర్‌పర్సన్ పావని జంగ య్య యాదవ్ పాల్గొని పలు అంశాలను ప్రస్థావించారు. వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ ఏర్పాటు చేయాలని, బస్తీ దవాఖానలలో వైద్య పరికరాలను ఏర్పాటు చేయాలని, పట్టణంలోని రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ప్రయాణికులు ఎదుర్కొంటు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని జిల్లా బస్సులుపట్టణంలోకి వచ్చేలా చర్యలుతీసుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

సమస్యలను వివరిస్తున్న బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్, జనవరి 8: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన దిశ సమావేశంలో చిలుకానగర్ కార్పొరేటర్ పలు అంశాలపై మాట్లాడారు. చిలుకానగర్ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం శిథిలావస్థకు చేరిందని, వసతులు సరిగా లేవని, సమస్యలు పరిష్కరించేవిధంగా చూడాలన్నారు. దవాఖానను 50 పడకలుగా మార్చాలన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు. అనంతరం బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పలు విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.

భూ సమస్యలను పరిష్కరించాలి

శామీర్‌పేట, జనవరి 8 : రైతుల భూ సమస్యలను తక్షణ పరిష్కరించాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి డీజీ.సాయిలుగౌడ్ డిమాండ్ చేశారు. మూడుచింతలపల్లి మండల రెవెన్యూ సర్వే నంబర్ 16లో దాదాపు 2 ఎకరాల 30 గుంటల వ్యవసాయ భూమి గూదే భిక్షపతికి బదులుగా అతని తమ్ముడు గూదే మల్లేశ్ పేరున ధరణిలో పొందుపరచడం జరిగిందన్నారు. ఈ విషయంపై రైతు పక్షాణ విచారణ జరిపి భిక్షపతికి రావాల్సిన భూమి రికార్డులు అతని పేరుకు మార్చి, హక్కు పత్రాలను అందజేయాలని కోరారు. రికార్డు మార్పు కోసం మూడుచింతలపల్లి తహసీల్దార్ వెంకట నర్సింహారెడ్డికి మెమోరాండం, ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

సొసైటీలన్నీ రైతుల ఆస్తులే..

మూడుచింతలపల్లిలో వ్యవసాయదారుల సేవా సహకార సంఘం నూతన కార్యాలయ భవానాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి.

- వ్యవసాయదారుల సేవా సహకార సంఘం నూతన కార్యాలయం ప్రారంభం
- పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామీర్‌పేట, జనవరి 8 : సొసైటీలన్నీ రైతుల ఆస్తులేనని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్‌లో నాబార్డు నిధులు రూ.94 లక్షలతో నూతనంగా నిర్మించిన నూతన కార్యాలయం, గోదాము, షటర్లను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా, రైతాంగం పరంగా అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామన్నారు.మూడుచింతలపల్లి మండలంలో రైతాంగం కోసం ఇన్ని సదుపాయాలు సమకూర్చుకోవడం రైతుల అదృష్టం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 3 ఎకరాల 17 గుంటల భూమిని సొసైటీకి కేటాయించడం జరిగిందన్నారు. సొసైటీ అభివృద్ధి కోసం రూ.2 కోట్లు కేటాయించామని అప్పుల్లో ఉన్న శామీర్‌పేట వ్యవసాయ దారుల సేవా సహకార సంఘంనేడు రూ.60 లక్షల లాభాలను గడించిందన్నారు. సొసైటీల ద్వారా రైతాంగానికి ఎన్నో సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. విదేశీ చదువుకు రూ.30 లక్షలు, ఇంటి రుణం రూ.70 లక్షలు, భూమి కొనడానికి అప్పు, తదితర సదుపాయాలు ఉన్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలుహుయాదవ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్యాయాదవ్, డైరెక్టర్లు, సీఈవో నర్సింహులు, మాజీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి:ఎమ్మెల్యే

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ఉప్పల్, జనవరి 8 : నియోజకవర్గంలోని కాలనీల సమగ్రాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్ హెచ్ఎంటీనగర్‌కాలనీలోని కొన్ని వీధుల్లో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పైపులైన్ల సామర్థ్యం పెంచాలన్నారు. అదేవిధంగా కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. కాలనీ సమస్యల పరిష్కారానికి తనవంతు తోడ్పాటు అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు పనులు పూర్తిచేస్తామన్నారు. దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తామని, దీర్ఘకాలిక సమస్యల సాధనకు నిధులు తీసుకువస్తామన్నారు. సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురావాలని, చర్చించి, తగిన పరిష్కార చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కోటేశ్వర్‌రావు, కిరణ్,సతీష్, రాజిరెడ్డి, నర్సింగరావు, ఆంజనేయులు, బాల్‌రెడ్డి, రామరాజు, నిర్మలారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 8: సోలర్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం హైదరాబాద్ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఏఈ స్వరూప

చర్లపల్లి, జనవరి 8: చర్లపల్లి డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలోని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి గృహంలో ఇంజినీరింగ్ ఏఈ స్వరూప, వివిధ విభాగాల అధికారులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించేలాఅధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరక్టర్ బాల్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు సీతారామిరెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, వెంకట్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికను సందర్శించిన రాజస్థాన్ వ్యవసాయ కార్యదర్శి



అలియాబాద్ రైతు వేదికను సందర్శించి సేవలను తెలుసుకుంటున్న రాజస్థాన్ వ్యవసాయ కార్యదర్శి రాజన్ విశాల్

శామీర్‌పేట, జనవరి 8: రైతు సంక్షేమానికి ప్రభుత్వాల కృషి రైతాంగం ఎదుగుదలకు ఎంతగానోదోహద పడుతుందని రాజస్థాన్ రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి రాజన్ విశాల్ ఐఏఎస్ అన్నారు. రాష్ట్రంలోని రైతు వేదికల పనితీరు తెలుసుకోవడానికి రాష్ట్రంలో బుధవారం వారు పర్యటించారు. పర్యటనలో భాగంగా శామీర్‌పేట మండలం అలియాబాద్‌లోని రైతు వేదికని సందర్శించి రైతులకు అందిస్తున్న సేవలు, పనితీరును అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించిన ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ పనితీరును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కమిషనర్ ఆఫీస్ డీడీఏ సింగారెడ్డి, ఏడీఏ వినోద్‌కుమార్, మేడ్చల్ ఏడీఏ వెంకట్‌రామ్‌రెడ్డి, వ్యవసాయ అధికారి రమేశ్, ఏఈవోలు రవికుమార్, సుధీర్‌కుమార్,రైతులు ఉన్నారు.

ఇంటింటికీ తాగునీరు అందిస్తాం

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 8: ఇంటింటికీ తాగునీటిని అందిస్తామని కౌన్సిలర్ వసుపతి రమేశ్‌గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ 1వ వార్డు సీఎన్ఆర్ కాలనీలో రూ. 2 లక్షలతో చేపట్టిన తాగునీటి పైప్ లైన్ పనులను బుధవారం కౌన్సిలర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రామకృష్ణ, ఉపాధ్యాక్షులు చందన్, అచ్చుత్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

13వ వార్డులో తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ రమేశ్‌గౌడ్

పాఠశాలలో మరుగుదొడ్లు ప్రారంభం

కీసర, డిసెంబర్ 8: మండల పరిధిలోని యాద్గార్‌పల్లి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలో అమ్మాఆదర్శ పాఠశాల,ఎంపీటీసీ నిధులతో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసి మరుగుదొడ్లను బుధవారం పాఠశాల చైర్మన్ చైర్మన్ ప్రేమలత ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ యాదగిరి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు

మల్లాపూర్, జనవరి 8: ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కాప్రా మండల తహసీల్దార్ సుచరిత హెచ్చరించారు. కాప్రా మండల పరిధిలోని వంపుగూడ గ్రామంలో సర్వే నెం. 104 ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతున్నట్లు తెలుసుకున్న ఆమె బుధవారం ఆస్థలాన్ని పరిశీలించారు.

సురక్షిత ప్రయాణానికి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి

మేడ్చల్, జనవరి 8: సురక్షితంగా గమ్యం చేరాలంటే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ట్రాఫిక్ నిబంధనలపై ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకొని, పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించపోవడం, రాంగూరూట్‌లో వెళ్లడం, అతి వేగంగా వెళ్లడంతో ప్రమాదాలు జరిగి, ప్రాణ,ఆస్తినష్టాలు జరుగుతున్నాయన్నారు.మైనర్స్‌కు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు జైలుపాలు కావాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీలత, డైరెక్టర్లు సరోజా రెడ్డి, అనురాగ్ రెడ్డి, పీఆర్‌వో రవిసుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అసం రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులు

బస్సులను ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ సుధాకర్, అధికారులు

మేడ్చల్, జనవరి 8: శబరిమలకు అద్దెప్రాతిపదికను మేడ్చల్ ఆర్టీసీ డిపో నుంచి బస్సులు నడిపించను న్నట్టు డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు. ఆర్టీసీ డిపో ఆవరణలో శబరిమలకు వెళ్లే ప్రత్యేక బస్సులను బుధవారం పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను అద్దె ప్రాతిపదికన నడిపించనున్నామని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ స్నేహలత, ఉద్యోగులు ఆనంద్, సహదేవుడు, సత్తిబాబు, వెంకటేశ్, విజిలెన్స్ ఇన్‌చార్జి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డీల సంక్షేమానికి కృషి చేస్తా

చర్లపల్లి, జనవరి 8: రెడ్డిల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలు పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ రెడ్డికాలనీలో ఏర్పాటు చేసిన కుషాయిగూడ రెడ్డి సంక్షేమ సంఘం సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12న జీఆర్ఎస్ఎస్ గార్డెన్‌లో నిర్వహించే డివిజన్ రెడ్డి సంక్షేమ సంఘం సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరై యోలాచర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరక్టర్ నాగిళ్ల బాల్‌రెడ్డి, నాయకులు సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, బీవీఎన్.రెడ్డి, వెంకట్‌రెడ్డి, బత్తుల శ్రీకాంత్‌యాదవ్, సురేశ్‌రెడ్డి, చందర్‌రెడ్డి, యాదవ్‌రెడ్డిలతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త తరలింపులో నిర్లక్ష్యం

చర్లపల్లి, జనవరి 8:డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లపై కాలనీవాసులు చెత్తను వేయడంతో స్థానికులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డివిజన్ పరిధిలోని ఈసీనగర్, కుషాయిగూడ, నాగర్జుననగర్ కాలనీ, బీఎన్‌రెడ్డినగర్, ఆఫీసర్స్ కాలనీ, చక్రీపురం, వీఎన్‌రెడ్డినగర్, చిన్న చర్లపల్లి, రాజీవ్ గృహ కల్ప కాలనీ, అంబేద్కర్‌నగర్ తదితర కాలనీల్లో చెత్తను సేకరించే సిబ్బంది ఇంటింటికి రాకపోవడంతో స్థానికులు రోడ్ల వెంట చెత్తను పారబోస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని కోరుతున్నారు.

నాగర్జుననగర్ కాలనీ రోడ్డు నంబర్2లో పేరుకుపోయిన చెత్త

చైనా మంజాను విక్రయించినా వినియోగించినా చర్యలు తప్పవు

ఘట్‌కేసర్, జనవరి 8: సంక్రాంతి సందర్భంగా పతంగులు ఎగురవేసేందుకు గాను చైనా మంజాను వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి.పరుశురాం హెచ్చరించారు. ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ నైలాన్, సింథటిక్ దారాల తో తయారు చేసే చైనా మంజాలతో పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. చైనా మంజాను పతంగులకు వాడి బయ ట పడేసినట్లయితే అవి చెట్లకు, ఎలక్ట్రిక్ తీగలకు వేలాడి ఉండ టంతో పక్షలు, ప్రజలకు చుట్టుకుని ప్రాణాలు కోల్పోతున్నట్లు చెప్పారు. చైనా మంజాను నిలువ చేసినా, వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా వాడినట్లు దృష్టికి వస్తే 100 నెంబర్‌కు గాని పోలీసు స్టేషన్‌కు గాను సమాచారం అందించాలని కోరారు.

11నుంచి రాష్ట్ర ఓపెన్ మినీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

నేరేడ్‌మెట్, జనవరి 8: ఉప్పల్‌లో రాష్ట్ర ఓపెన్ మినీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఈనెల 11 నుంచి 13 తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు బ్యాడ్మింటన్ అకాడమి చీఫ్ కోచ్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. అండర్ 11 కేటగిరి, అండర్ 13 కేటగిరికి చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ టోర్నమెంట్ బ్యాట్ ఆదేశాల మేరకు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్ ఉప్పల్‌లోని గోవర్ధన్ బ్యాడ్మింటన్ అకాడమిలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులతో పాటు ప్రసంశాపత్రాలను అందజేస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఉప్పల్, జనవరి 8: చిలుకానగర్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్య సలహాదారులు కె.జేమ్స్‌రాజ్ సమక్షంలో బుధవారం చిలుకానగర్ క్రైస్తవ సమాధుల స్థలంపై చర్చించారు. సమాధుల స్థలంపై చర్చించి, అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాలని తీర్మానించారు. అనంతరం కార్యవర్గం ప్రకటించారు. ముఖ్యసలహాదారులుగా జేమ్సరాజ్, కిరణ్‌కుమార్, పీటర్‌పాల్, సురేష్, చైర్మన్ స్వర్ణలత, వైస్‌చైర్మన్ స్వర్ణలత, పల్లాటి ఇస్సాక్, అధ్యక్షుడు విబి.నర్సింహా, ఉపాధ్యక్షుడు సాయిలు, గణేష్, నవీన్, ప్రధాన కార్యదర్శిగా మారపాక పాల్ నాగయ్య, జాయింట్ సెక్రటరీలుగా సంపత్‌కుమార్, రాజు, సుందర్‌రాజ్, కోశాధికార్లుగా డేవిడ్, శ్యామ్, కార్యనిర్వాహకులుగా వెంకటేష్, ప్రాన్సిస్, ప్రేమ్‌కుమార్, భరత్, పృథ్వీ, కార్యవర్గ సభ్యులుగా ఆదాం, సుక్క హరిబాబు, అశోక్, దయాకర్, సామేల్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమస్యల సాధనకు నిరంతరం కృషిచేస్తామన్నారు.

నిరుపేదలకు కుట్టు మిషన్ల పంపిణీ

మల్లాపూర్, జనవరి 8: కాప్రా సర్కిల్ వాసవి క్లబ్, వనిత క్లబ్, కపుల్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన సీడ్ బాల్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నుంచి 3 కుట్టు మిషన్లు క్లబ్‌లకు రావడం జరిగింది. దీంతో వారు నిరు పేద కుటుంబాల వారికి కుట్టు మిషన్లను అందజేసి చదువుకు నిమిత్తం యువతికి రూ.5 వేలు అందజేశారు.

గంజాయి అమ్ముతున్న ఇద్దరు అరెస్టు

మల్కాజిగిరి, జనవరి 8: గంజాయి అమ్ముతున్న ముగ్గురుని అరెస్టు చేసిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... మల్కాజిగిరికి చెందిన భాస్కర్, ఫరోజ్, నాగాపూర్ నుంచి గంజాయి తీసుకొచ్చి ఇక్కడ అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారంతో పోలీసులు బొల్లారం రైల్వేస్టేషన్ వద్ద దాడిచేసి ఇద్దరిని యువకులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 4030 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని ఇద్దరిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.

రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కమిటీ అధ్యక్షుడిగా పృథ్వీ

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 8: తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కమిటీ అధ్యక్షులుగా పృథ్వీ నియమితులయ్యారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా నవీన్‌రెడ్డి, సంపత్, ఉపాధ్యక్షులుగా సునీల్, దుర్గాభవానీ, శెర్పాల్ నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సైదిరెడ్డి, పారుక్, కార్యర్శులుగా చంద్రకళ, వినయ్, మహేందర్, అభిలాష్, సంయుక్త కార్యదర్శిగా బలరాం, వినయ్, రవి, విజయ్ కుమార్,కోశాధికారిగా శ్యామ్ తదితరులు నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాంరెడ్డి, ప్రధానకార్యదర్శి భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కమిటీ సభ్యులు

కబ్జా చేసిన రోడ్డు, పార్కు స్థలాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్

పీర్జాదిగూడ, జనవరి8: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి మేడిపల్లి కమలానగర్‌లో రోడ్డు, పార్క్ కబ్జాకు గురైందని ఫిర్యాదు అందడంతో బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. మేడిపల్లి కమలానగర్‌లో సర్వే నంబర్ 40లో ఉన్న శ్రీ మాతాజీ నిర్మలాదేవి సహజయోగ కేంద్రం భవనం పక్కన రోడ్డు స్థలంలో మండపం, ప్రహానీ నిర్మించారని పలుసార్లు మున్సిపల్ అధికారుకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడంతో సహజయోగ సభ్యులు గౌరి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్,రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి బుధవారం రోడ్డును, పార్కు స్థలాన్ని పరిశీలించారు. హైడ్రా కమిసనర్ సర్వే నంబర్ 40కి సంబందిన లేఅవుట్‌ను పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. విచారణ చేసి చర్యలు చేపడతామని అన్నారు.

బోడుప్పల్‌లో....

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమణలు, చెరువు కబ్జాలపై అందిన ఫిర్యాదుల మేరకు బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెంగిచర్ల చింతల చెరువును పరిశీలించారు. చెరువు ప్రాంతంలో జరిగిన కబ్జాల వివరాలను మేయర్ అజయ్‌ను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన హైడ్రా కమిషనర్ త్వరలో ఫిర్యాదుల పై విచారణ జరిపిన అనంతరరం వచ్చిన నివేదికను బట్టి చర్యలుంటాయని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పోచారం,జనవరి8:పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్‌లో ఈనెల 9న విద్యుత్ సరాఫరాను నిలిపివేస్తున్నట్లు నారపల్లి ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు.ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు సంస్కృతి టౌన్‌షిప్‌లో మరమ్మతుల కారణంగా టౌన్‌షిప్ అన్ని బ్లాక్‌లలో,పల్లవి స్కూల్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉప్పల్: 11 కేవీ రాంరెడ్డినగర్ ఫీడర్ పరిధిలోని బాలకృష్ణనగర్, కేసీఆర్‌నగర్, సాయికృష్ణకాలనీ, శ్రీరామకాలనీ, వెంకటసాయినగర్, కేటీఆర్‌నగర్, భరత్‌నగర్ రోడ్డు నం 10, శ్రీనగర్‌కాలనీ, టీవీకాలనీ, గాంధీనగర్, నేతాజీనగర్, అరవింద్‌నగర్, శ్రీరమణపురం, చర్చికాలనీ, శ్రీరామకాలనీ, కేటీఆర్ కాలనీ, జనప్రియ అపార్ట్‌మెంట్స్, జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డు రామంతాపూర్ వార్డు ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని భగాయత్ ఏఈ బి.కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్, కిందిబస్తీ, జాతీయ రహదారి, వినాయక్‌నగర్, టీచర్స్ కాలనీ, స్టేషన్ రోడ్డు, కంట్రీక్లబ్, ఎన్జీవోస్ కాలనీ, బాలాజీనగర్, జ్యోతినగర్ విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు తెలిపారు. అలాగే ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు అత్వెల్లి సబ్‌స్టేషన్ పరిధిలో, ఎల్లంపేట గ్రామానికి సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు తెలిపారు.

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి అవుషాపూర్‌లో ఈనెల 9 ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అవుషాపూర్ ఫీడర్ పరిధిలోని అవుషాపూర్, అరోరా కాలేజీ, కేపాల్, గోల్డెన్ వాలీ కాలనీ, జగత్‌స్వప్న క